


దీపావళి కథల పోటీలో
పాఠకుల నిర్ణయానికై ఎంపిక చేసిన కథ

# నైతికం

రాత్రి తొమ్మిది గంటలు కావస్తోంది.

అప్పటిదాకా కాస్సేపు హోంవర్కు చేస్తూ, టీవీ చూస్తూ గడిపిన పిల్లలిద్దరూ నిద్రపోయారు.

టీవీ చూడకుండా వాళ్ళు హోం వర్కు చేయరు. ఆ పని పూర్తవడానికి టీవీచూడ్డానికి ఒప్పుకుంటుంది సునంద.

ఈ రోజుల్లో పిల్లల్ని కాన్వెంటుకి పంపడం ఇంటికొచ్చాక వాళ్ళచేత కాస్సేపు చదివించి హోం వర్కు చేయించడం - అంతా ఓ యజ్ఞమే.

సాధారణంగా ప్రతి ఇంట్లోనూ ఈ బాధ్యతలు మోసేది తల్లే. ఎక్కడో వ్రేళ్లమీద లెక్కపెట్టే కుటుంబాల్లోనే తల్లిదండ్రులిద్దరూ ఇటువంటి బాధ్యతలు పంచుకునేది.

మొదటి రకానికి చెందిందే సునంద పరిస్థితి.

పిల్లలకి దుప్పటి కప్పి, వాళ్ల పుస్తకాలు తీసి బల్లమీద సర్ది, హాల్లోకి వచ్చి సోఫాలో కూర్చుంది సునంద. టీవీలో ఏదో సీరియల్ వస్తోంది.

డబ్బింగ్ సీరియల్. డైలాగులు పట్టిపట్టి చెబుతున్నట్లున్నాయి. బోరుగా అనిపించి టీవీ కట్టేసింది.

భర్త జగదీష్ ఇంకా ఇంటికి రాలేదు. ఈ మధ్య అతను రోజూ ఆలస్యంగానే వస్తున్నాడు. పెళ్లయిన కొత్తలో ఏడింటికల్లా ఇంటికి వచ్చేవాడు. తొలి సంతానం చింటూ - అంటే చిన్మయ పుట్టిన తరువాత కూడా అతనలాగే తొందరగా ఇంటికొచ్చేవాడు.

తర్వాత కవిత పుట్టాకనే జగదీశ్‌లో కాస్త మార్పు చోటుచేసుకుంది. అది ఈ రోజు అలవాటుగానూ మారిపోయింది. రోజూ తొమ్మిది గంటలు దాటాకే ఇంటికొస్తున్నాడు.

అదే ఆలోచిస్తూ కూర్చున్న సునందకి కాలింగ్ బెల్ మ్రోగడంతో లేచివెళ్లి తలుపు తీసింది. వచ్చింది భర్త జగదీశ్.

అతను లోపలికి వచ్చాక తలుపు వేసి వచ్చి సోఫాలో కూర్చుంది.

## మా ఊరు

అప్పిచ్చువాడు అదృశ్యమై పోయాక
ఎప్పుడు పారే ఏరు ఇంకి పోయాక
ద్విజులు యువజనులు వలస పక్షులై ఎగిరి పోయాక
ఊరు బాగుందా !

పచ్చని ప్రతి చేలు ఉరికొయ్యలయ్యాక
బ్యారనీలు బూతు బంగళాలయ్యాక
గోమాతలు కబేళాలకు తరలిపోయాక
ఊరు బాగుందా !

చల్లని పూరిపాకలు కూలిపోయాక
పెంకుటిళ్ల కప్పుల్లో జిల్లేళ్లు మొలిశాక
కాంక్రీటు బతుకులు కదలిపోయాక
ఊరు బాగుందా !

పాడిపంటలు వట్టి పోయాక
కులవృత్తులు కూలిపోయాక
మంచి మమతలు మాసిపోయాక
ఊరు బాగుందా !

పెచ్చులూడిన గోడలు
నెర్రెబారిన బీడులు
బక్కచిక్కిన దూడలు
ఇవ్వేగా మా ఊరు జాడలు

– మండవ సుబ్బారావు

అతను బట్టలు మార్చుకుని, స్నానం చేసి వచ్చాడు పావుగంటలో. ఆమె డైనింగ్ టేబుల్ మీద కంచాలు పెట్టి వడ్డిస్తుంటే అతనొచ్చి కూర్చున్నాడు.

"మళ్లీ బార్‌కెళ్లొచ్చారా?" భర్తని అడిగింది సునంద చాలా మామూలుగా.

ఆ అడగడం నిలదీస్తున్నట్లు లేదు. సంజాయిషీ అడుగుతున్నట్లూ లేదు. 'మీరు మగ మహారాజులు కదా! మీ ఇష్టం వచ్చినట్లు తిరగండి' – అన్నట్లుంది.

జగదీశ్ మాట్లాడలేదు. మౌనంగా అన్నం కలపసాగాడు.

"అసలు చిరాకొస్తోందనుకో....' కూరా అన్నం ముద్ద నోట్లో పెట్టుకుని నమిలి మింగాక ఉపోద్ఘాతంలా మొదలెట్టాడు. ఆమె వినడానికి ఆసక్తి చూపించలేదు. అన్నం తింటోంది.

"ఏదో పని కోసం వస్తారు. చేసి పెడతాం... అంతటితో వదుల్తారా అంటే వదల్రు. సాయంత్రం ఫలానా చోటుకి రావాలి సార్,రాకపోతే వట్టు సార్.. ప్రామిస్‌లు చేయించుకుని.. ప్రాణం తీసేస్తున్నారనుకో... మరీ బుద్ధావతారంలా మడిగట్టు కొనడం బాగుండదని.... అబ్బె! ఒక్క పెగ్గే... అదీ పూర్తిగా తీసుకోలేదు..." తడబాటు రాకుండా ప్రయత్నిస్తూ చాలా జాగ్రత్తగా చెప్పాడు జగదీశ్.

పెగ్గుఅంటే ఎంతో ఆమెకు తెలీదు. కానీ అతను అంతకు మించి ఎక్కువ తాగాడని మాత్రం ఆమెకి అర్థమయింది. ఆ మాటే అన్నదామె : "మీరు కొంచెం టచ్ చేసి మాత్రంరాలేదు. ఎక్కువే తీసుకున్నారు..." అని.

"అబ్బెబ్బె! గాడ్ ప్రామిస్..." అని ఏదో చెప్పబోయాడు జగదీశ్.

"వద్దు! ప్రామిస్‌లు చేసి మరో తప్పు చేయొద్దు.... పులుసు కలుపు కుంటారా?" అనడిగింది.

అతను ఇంక మాట్లాడలేదు. పెరుగు పోసుకుని, తిని, లేచి వెళ్లాడు.

ఆమె తిని, డైనింగ్ టేబుల్ శుభ్రం చేసేదాకా టీవీ ఛానళ్లు అటూ ఇటూ మారుస్తూ చూశాడు.

ఆమె బెడ్ రూమ్‌లోకి వెళ్లి పిల్లల్ని మంచం మధ్యకి జరిపి తాను ఇటు వైపు పడుకుంది.

ఐదు నిమిషాలకి జగదీశ్ బెడ్‌రూమ్‌లోకి వచ్చాడు. భార్య ప్రక్కనే పడుకునే అవకాశం లేదు. క్షణం సేపు అలా నిల్చుని, ఇక అటువైపు వెళ్లి పడుకున్నాడు.

కొత్తగా వచ్చిన ఈ మందు అలవాటు తప్ప జగదీశ్‌లో మరే అలవాట్లూ లేవని ఆమెకూ తెలుసు.

అయితే ఒక వ్యసనం మరో వ్యసనానికి ద్వారాలు తెరుస్తుందన్నది ఆమె అభిప్రాయం.

భర్త ఇంటికి వచ్చే సమయానికి పిల్లలు నిద్రపోతుండడం ఒక విధంగా మంచిదే అనిపించినా, తండ్రితో కాస్సేపు సరదాగా గడిపే అవకాశం కోల్పోతున్నారని ఆమెకు బాధగా అనిపిస్తోంది.

జగదీశ్ అటూఇటూ కదిలాడు. తల ఎత్తి భార్యకేసి చూశాడు. ఆమె నుదిటిమీద చేయి ఉంచుకుని కళ్లు మూసుకుంది.

ఆమె నిద్రపోవడం లేదు. ఆ సంగతి అతనికీ తెలుసు. భర్త పడుతున్న తాపత్రయం ఆమెకీ అర్థమయింది.

కానీ ఆమె మనస్సు ఎందుకో చికాగ్గా ఉంది. దానిక్కారణం ఏమిటో ఆమెకే తెలియడం లేదు. పిల్లలతో కూడా ఈ రోజు సరిగ్గా కూచో లేకపోయింది. వాళ్ళే ఏదో చేసుకున్నారు. చదువుకున్నారు. అన్నాలు తిని మంచం ఎక్కారు. తను సోఫాలో కూర్చున్నదన్న మాటేగాని మనసంతా ఏదోగా ఉంది.

దానికితోడు, భర్త మామూలుగానే ఆలస్యంగానే రావడం... మరీ చికాగ్గా అనిపించింది సునందకి.

జగదీశ్ విసుక్కుంటూ నిద్రపోయాడు. అదీ ఆమెకు అర్థమయ్యింది. మరొకప్పుడైతే ముసిముసిగా నవ్వుకునేది. ఒక్కొక్కప్పుడు భర్త దగ్గరికి వెళ్ళి, అతని జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి లాలించేది...అది చాలాకాలం కిందట... మూడు నాలుగేళ్ళ కిందటి మాట. ఆ రోజులు మళ్ళీ రావు... మారిపోయాయి. పోతున్నాయి.

'ఇప్పుడు జీవితం యాంత్రికమయిపోతోంది. ఇల్లూ, ఆఫీసు.... ఇల్లు రొటీన్.... ఆఫీసూ రొటీనే.... కానీ, పరిస్థితులే బాగోలేవు... తనకే బాగోలేవు. మిగిలిన వాళ్లు బాగానే ఎంజాయ్ చేయగలుగుతున్నారు. అది ఎంజాయ్‌మెంటా... అదే ఆమెకి అర్థం కాని ప్రశ్న!

'అవకాశాలతో అవసరాల్ని భేరీజు

వేసుకుంటూ నటిస్తున్న మనుషులు.... ఇక్కడ నైతికం, అనైతికం అన్న మాటలకి తావులేదు. జీవితం సాఫీగా వెళ్లిపోవడం ముఖ్యం. రోజు గడవడం ముఖ్యం. ఎలా వెళ్లిపోయిందని కానీ, ఎలా గడిచిపోయిందని కానీ ఆరాలు తీసుకోవలసిన పనిలేదు.....'

ఆమెకి నిద్ర రావడం లేదు. 'మేడమ్ మడి.....' 'మేడమ్ మడి.....' అవే మాటలు చెవుల్లో గింగుర్లాడుతున్నాయి. ఆఫీసులో వసంతరావు ఆరోజు మధ్యాహ్నం అన్నమాటలు. అలా తనను అనడం అది ఎన్నో సారో.... చాలా సార్లు అన్నాడు. ఒకటి రెండు సార్లు వినిపించేట్లు...కొన్ని సార్లు గొణిగినట్లు....

తను అంతగా మడికట్టుకుందా...? వాళ్ల దృష్టిలో అది వెటకారం. అతనామాట అన్నప్పుడు ఇద్దరు ముగ్గురు కొలీగ్స్ కిసుక్కున నవ్వడం కూడా మామూలే!

ఆడవాళ్ల టేబుల్ దగ్గరకొచ్చి, ముఖ్యమైన పనిలేకున్నా సరే.. మీదకి వంగి ముఖంలో ముఖం పెట్టి మాట్లాడే వసంతరావు; అవసరం ఉన్నా లేకున్నా మేడమ్ పెన్నోసారి ఇస్తారా..... ఎరైజర్ ఉందా?..... స్కేలు ఉందా.... అంటూ వచ్చి ఆ ఇచ్చిన వస్తువుని వేళ్ళు తాకేట్లు అందుకుని వెళ్లే మనోజ్; రోజుకో రకం సెంటు స్ప్రే చేసుకుంటూ, రెండు రోజులకో సెల్ మారుస్తూ, ఆడవాళ్ల చుట్టూ జోకులేస్తూ తిరిగే వెంకట్; ఇంకా అలాంటి బాపతే దుర్గాప్రసాద్ వగైరా....

వాళ్లకి తగ్గట్లే అన్నట్లు - హైమావతీ, నందినీ, సుమిత్ర, మణికుమారి వగైరా.... ఆమె కళ్లలో మెదిలారు....

'వాళ్లలా తనెందుకు గడవలేకపోతోంది?.... అనైతికం!'

'గాడిద గుడ్డేం కాదు.... మగాళ్లు చేస్తే తప్పులేంది.... ఆడది చేస్తే తప్పా.... అంతగా మడిగట్టుకోనక్కర్లేదమ్మా.....' ఓరోజు మణికుమారి అన్నమాటలు చప్పున స్ఫురించాయి సునందకి.

మగవాళ్లేనా? ఆడవాళ్లు మాత్రం తక్కువ తిన్నారా? అంత దగ్గరికి వెళ్లి, వాళ్లని తాకేట్లు నిల్చుని మాట్లాడ్డం, గారాలు పోతూన్నట్లు మాట్లాడ్డం....

'ఈ సంగతి తెలుసా?నందిని స్కూటర్ కొనుక్కోవడానికి వసంతరావు పదివేలు అప్పిచ్చాట్ట... అది నిజమైన అప్పో...కాదోలే... ఏమిటో?.....' అంటూ వారం కిందట మణికుమారి వచ్చి చెవిలో రహస్యంగా చెప్పింది.

'మొన్న వాళ్లిద్దరూ సినిమాకెళ్లారుట!... నిన్న వీళ్లిద్దరూ ఫలానా హోటల్‌కెళ్లారుట....' అంటూ ఆమె అలాంటి విషయాలు రోజుకొకటి ఏదో చెబుతూనే ఉంటుంది.

మనోజ్‌తో హైమావతి సినిమాలకి, షికార్లకీ వెళుతుందనీ, సుమిత్రా-వెంకట్ చాలా క్లోజ్‌గా మూవ్ అవుతారనీ.... ఆఫీసులో గుసగుసలు పోతున్నాయి. మణికుమారి వాటిని అప్పుడప్పుడు సినిమాగా చూపిస్తుంది.

ఓ రోజు హైమావతి కుర్చీలో వెనక్కి వాలి కూర్చుంటే మనోజ్ వచ్చి, ఆమె కుర్చీమీద చేయి వేసి, ఆమె మీదకి వంగి 'ఏంటి మేడమ్ దల్‌గా ఉన్నారు' అనడిగితే -

'ఏం ఉందీ ఆడవాళ్ల బాధలు...సరిగ్గా వంట చివర్లో గ్యాస్ అయిపోయి చచ్చింది. ఎలాగో పూర్తి చేశాను. టిఫిన్ కూడా తిన లేదు... మీకేం మగమహారాజులు....' అని హైమావతి నిష్ఠూరాన్ని,బాధని ధ్వనిస్తూ అనే సరికి -

మనోజ్ అటెండర్ని పిలిచి టిఫిన్ తెప్పించగా ఇద్దరూ జోకులేసుకుంటూ తిన్నారు.

ఇక నందిని అయితేవసంతరావుని దబాయించి మరీ తనకు కావలసింది తెప్పించు కుంటుంది.

'చూశావా! అటెండర్ని పిలిచి కాఫీ తను తెప్పించుకోవచ్చు కదా! ఆ వసంతరావుకి చెప్పాలా?..' అంటూ నందిని గురించి మణికుమారి చాలా సార్లు కామెంట్ చేసింది.

అందుకు తగ్గట్టుగానే వాళ్లు షోకులు చేసుకొస్తారు. వాళ్లకొచ్చే జీతాలతో పోల్చుకుంటే వాళ్లుచేసే షోకులు ఎక్కువ. ఆ మాటకొస్తే మణికుమారి మాత్రం....?


ఎక్కువ షోకులే చేస్తుంది. తరచూ సాయంత్రం గంట పర్మిషన్ పెట్టి వెళ్లిపోతుంటుంది. ఓసారి తను చూసింది - ఎవరో వచ్చి ఆమెను బండిమీద ఎక్కించుకుని వెళ్లారు. అలా వెళ్లడంలో ఏదో తేడా కనిపించింది తనకి.

అందరికీ పెళ్ళిళ్లయ్యాయి. పిల్లలున్నారు. పరాయి మగాళ్లతో ఇలాగేనా ప్రవర్తించేది!?

టిఫిన్ ఖర్చులు, సినిమా ఖర్చులు, ఇతర అవసరాలు... చాలా తీరిపోతుంటే చాలా? ఇంకేం అనిపించదా? ఈ విషయాలన్నీ వాళ్ల భర్తలకి తెలుసా? తెలిసినా ఏమీ అనరా?!

తెలియకుండా ఎందుకుంటుంది? రాబడికి మించిన షోకులు చేస్తుంటే తెలియదనుకోవడం వట్టి భ్రమే!... ఇదంతా సరైన ధోరణేనా...

తన భర్త జగదీశ్?! ఆఫీసులో అతనూ అలాగే ప్రవర్తిస్తున్నారా? అతనికీ - హైమావతి



లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారు నిర్వహించిన పాత్రికేయ అభినందన సభలో అంజలి పత్రిక రిప్రజెంటేటివ్‌గా సన్మానాన్ని అందుకుంటున్న ప్రముఖ నటులు, కవి, సాంస్కృతిక కార్యకర్త, సాహిత్య హితైషి శ్రీ బి. ఆంజనేయరాజు. వేదికపై పద్మశ్రీ డా॥తుర్లపాటి కుటుంబరావు తదితరులు ఉన్నారు.

లాంటిదో, నందినిలాంటిదో, సుమిత్రలాంటిదో.. ఫ్రెండు.... ఉండే ఉంటుందా?....

ఈ మధ్య ఈయనకి తిరుగుళ్లు చాలా ఎక్కువయ్యాయి.... ఓ ప్రక్క ఖర్చులు బాగా పెరిగిపోతున్నాయి. అత్తయ్యకి కంటి ఆపరేషన్ చేయించాలి. పదివేలు కావాలి... పిల్లలకి చెరో పదివేలూ కాన్వెంట్ ఫీజు కట్టాలి.. అపార్టుమెంట్ కొనుక్కోవాలని చూసొచ్చాం... ఫస్ట్ ఇన్‌స్టాల్ మెంట్ ఏభై వేలు కట్టాలి.

సుమిత్ర పిల్లాడికి జూనియర్ కాలేజీలో సీటు వెంకట్రావు మాట్లాడి వచ్చాడు. ఫీజు సంగతి చూద్దాంలే అన్నాడు. అంటే ఫీజు కూడా అతనే కట్టేశాడా...?

'మా ఆయనతో పెట్టుకుంటే హాఫ్ ఇయర్లీ ఎగ్జామ్స్ కూడా అయిపోతాయ్...' అంది సుమిత్ర.... అంటే వెంకట్రావు అనే తన భార్య కొలీగ్ తన ఇంటిపనులు చేసిపెట్టడానికి సుమిత్ర భర్త ఒప్పుకున్నట్లేగా!

ఇక్కడ అంగీకారం అంటూ ఏదీ ప్రత్యక్షంగా కనిపించదు. సర్దుబాటు. డాంబిక జీవితాల సర్దుబాటుతనం.. ఆ తత్వమే లేకపోతే అంత దాబుసరిగా బ్రతకడమూ కష్టమే మరి!

ఇది తప్పు కాదా!

'తప్పు అనుకుంటే తప్పే. మనం చూసే కళ్ళను బట్టి ఉంటుంది. ఫ్రెండ్‌షిప్ అని ఎందుకనుకోకూడదు? నేను ఇక్కడ మడిగట్టుకుని కూర్చున్నానని, అక్కడ మా ఆయన బుద్ధావ తారంలా ఉంటాడని గ్యారంటీ ఏమిటి? లెట్ దెమ్ ఎంజాయ్... అండ్ లెటిట్ ఎంజాయ్....' కిసుక్కున నవ్వి మణికుమారి అన్నదో రోజు. తను ఏవో సందేహాలు వ్యక్తం చేస్తే.

ఎటుపోతున్నాం మనం?

సమాధానం లేని ప్రశ్న కళ్లముందు కనిపించడంతో అస్తిమితంగా కదలింది సునంద. ఏవేవో ఆలోచనలు బుర్ర తినేస్తు న్నాయి. నిద్ర రావడంలేదు కళ్లు మండు తున్నాయి ఆఫీసు సంఘటనలే కళ్లలో మెదులు తున్నాయి. ఎంతకాదనుకుంటున్నా వదల కుండా వేధిస్తూ ప్రేరేపిస్తున్నాయి. తను మాత్రం ఎందుకు మడిగట్టుకున్నట్లు వాళ్లందరికీ కనిపించాలి. పదేపదే వాళ్ల చేత ఆ మాట ఎందుకు అనిపించుకోవాలి... అటువైపు తిరిగి

## సరిగ్గా యిక్కడే ...

ఆకులు
రాల్చుకున్న చెట్టులో
విశ్వాసాలు
రాల్చుకున్న మనిషి
అగ్నిపర్వతం
లాంటి దేహంలో
మండి లేస్తోన్న లావా
ఎండిన నదుల్లోంచి
పుట్టుకొస్తున్న అస్థిపంజరాలు,
కంకాళాలు - కళేబరాలు
సరిగ్గా యిక్కడే -
ఒక ఊరు మాయమయ్యింది

**- అరుణ్‌బవేరా**

చూసింది.

భర్త గురకపెట్టి నిద్రపోతున్నాడు. ఆమె లేచివెళ్ళి మంచినీళ్ళు తాగి వచ్చి కణతలకి బాగా అమృతాంజనం రాసుకుని పడుకుంది. ఆ మంటకి కాస్సేపటికి నిద్ర పట్టేసింది.

అద్దం ముందు నిల్చుని బొట్టు పెట్టు కుని, ముంగురులు సర్దుకుని, ఓసారి నిలువెల్లా చూసుకుంది సునంద. తనకే ఏదో తేడా కనిపించింది. అంటే రోజూ కన్నా కొంచెం షోకు ఎక్కువ చేసుకున్నదా.....? ప్రశ్న ఆ వెంటనే జవాబు వచ్చేశాయి. బ్యాగ్‌లో టిఫిన్ బాక్స్ సర్దుకుని బయల్దేరింది సునంద.

"ఏమిటింత సేపు చేశావు. ఆఫీసుకు లేటవదా?....." అంటూ ఆమె ఎక్కగానే స్కూటర్ స్టార్ట్ చేశాడు జగదీశ్. ఆమె సమా ధానం చెప్పలేదు. ఆమె ఆఫీసుకు ఏనాడూ లేటవదు. ఎప్పుడూ ఐదు నిమిషాలు ముందే ఉంటుంది. మిగిలిన వాళ్లంతా అరగటం పైనే లేటుగా వస్తారు. వాళ్లని అడిగే వాళ్లుండరు. ఈరోజు తనూ ఆఫీసుకు లేటుగానే వెళుతోంది. రోజూ తను భర్తని హడావిడి పెట్టేది. ఈ రోజు భర్త తనను హడావిడి పెడుతున్నాడు...

ఆఫీసులో అడుగు పెట్టగానే అప్పటికే వచ్చి ఉన్న స్టాఫ్ స్టైలు మారిన సునందను వింతగా చూశారు. ఆమె ముసిముసిగా నవ్వింది. ఎప్పటినుంచో ఆమెతో కలివిడిగా మాట్లాడాలని తాపత్రయ పడుతున్న మనోజ్ కన్నార్పకుండా ఆమెనే చూశాడు. మామూలు గానే అందంగా ఉండే సునంద... కొంచెం స్టైలు మార్చేసరికి ఆమెలో మరింత గ్లామర్ పెరిగింది.

"ఏమిటింత సడెన్‌గా గెటప్ మార్చే శావ్? ఇదే కంటిన్యూచెయ్.... ఆఫీసులో పోటీ పెరిగిపోతుంది..." మణికుమారి దగ్గరికి వచ్చి చెవిలో అనేసి నవ్వుకుంటూ వెళ్లిపోయింది.

"ఒక మాటంటాను మీరేమీ అను కోకపోతే మేడమ్..." అరగంట పోయాక మనోజ్ ఆమె సీటు దగ్గరికి వచ్చి అన్నాడు నెమ్మదిగా. ఆమె ఏమిటన్నట్లు నవ్వుతూ చూసింది. మామూలుగా అయితే అలా మాట్లాడ్డానికి ఆమె అవకాశమే ఇవ్వదు. ఉరిమి చూసేది...

"ఇవ్వాళ మీరు బావున్నారు మేడమ్..." అన్నాడు మనోజ్. ఒక ఆడదాన్ని లోబర్చు కోవడానికి లేదా ఆమెకు దగ్గర కావడానికి తొలిమెట్టు 'బావున్నారు' అన్న పద ప్రయోగమే.

"థాంక్యూ." అన్నదామె. అతనికి పట్టపగ్గాలు లేకుండా పోయాయి. ఓరకంటితో హైమావతి గమనిస్తోందన్న సంగతి అతను గ్రహించాడు.

"మడిబట్ట విప్పేశావా... పోన్లే చూళ్లేక చస్తున్నాను... ఉరిమి చూసే నీ కళ్లూ, బిగుసుకునే దవడలూ... ఇవ్వాళనుంచి ఫ్రీబర్డ్‌లా బిహేవ్ చెయ్....." మణికుమారి మళ్లీ వచ్చి ఏదో ఆఫీసు విషయం మాట్లాడుతున్నట్లు టేబుల్ మీదకి వంగి సునందతో అన్నది. కళ్లతోనే అలాగే అన్నట్లు తలూపింది సునంద.

'ఐసయిపోయాడు గురుడు... పాపం హైమావతి...." మణికుమారి మర్మగర్భంగా నవ్వుతూ అన్నది.

అరగంటపోయాక సునంద సీటు దగ్గరికి వచ్చాడు మనోజ్. "మాట్లాడితే స్టేట్ మెంట్ అంటాడు మేనేజర్... ఇప్పటికి అరడజను సార్లు వేసిచ్చాను. బోర్ కొడుతోంది ఈ చెత్త పని చేయడానికి...అవును కాఫీనా.... టీనా...?" అన్నాడు.

"మీ యిష్టం...." అన్నది సునంద.

"టీ తాగుదాం...." అని అటెండర్‌ని

పిలిచి రెండు స్పెషల్ టీ చెప్పాడు మనోజ్. హైమావతి గుర్రుగా చూసింది.

ఆ తరువాత ఆమెతో సరదాగా కబుర్లు చెప్పాలని మిగిలిన వాళ్లు తాపత్రయ పడ్డారు. మధ్యాహ్నం లంచ్‌టైంలో మణికుమారి మనోజ్‌ని ఉద్దేశించి అన్నది. "మనోజ్‌గారూ ఈ రోజు క్యాంటీన్‌లో మాకేమైనా స్పెషల్ ఇప్పిస్తారా?" అని.

"స్పెషలా? ఎందుకట?" అన్నాడు.

"ఎందుకో మీకే తెలియాలి మరి. ఉదయం నుంచీ ఆఫీసులో మీరు చాలా హుషారుగా ఉంటేనూ... బర్త్‌డే వగైరా ఉన్నాయేమోనని...."

"ఎంజాయ్ చేయడానికి బర్త్‌డేనే కావాలా... రండి సరదాగా వెజ్ బిర్యానీ తిందాం...."

"ఎవరు....నేనొక్కదాన్నేనా...."

"అమ్మో! మిగిలిన వాళ్లు నా జట్టు పీకెయ్యారూ..."

"సునందా మేడమ్ రండి.. సరదాగా.." అని సునందని కూడా పిలిచాడు మనోజ్.

"నేను బాక్స్ తెచ్చుకున్నాను...." సునంద అన్నది.

"బాక్స్ మేమూ తెచ్చుకున్నాం మేడమ్.. ఇంటికెళ్ళి మీ పనమ్మాయికివ్వండి హాయిగా తింటుంది...." మనోజ్ చెప్పాడు.

"గురూ! ఓన్లీ లేడీస్‌కేనా మాకూ ఉందా పార్టీ...." వసంతరావు అడిగాడు.

వెంకట్రావు ఏదో అనబోయాడు. ఇంతలో మనోజ్ వసంతరావు దగ్గరికి వచ్చి కళ్ళతోనే సౌంజ్ఞచేశాడు.

"సరేలే గురూ! మాకు పార్టీకి వచ్చే ఓపిక లేదు గాని మీరెళ్లండి..." అని వసంతరావు తన టిఫిన్ బాక్స్ తెరిచాడు. వెంకట్రావూ కూర్చుండిపోయాడు. హైమావతి గుర్రుగా తన టిఫిన్ బాక్సు తెరచి తలవంచుకుని తినడం ప్రారంభించింది.

"రండి మేడమ్...." అంటూ సునందని పిలిచాడు మనోజ్. సునంద సంశయించింది. శరీరం స్వాధీనంలో లేనట్లు క్షణంసేపు ఫీలయ్యింది. ఇంతలో మణికుమారి వచ్చి చెయ్యిపట్టుకుని లేపే సరికి ఇక లేవక తప్పలేదు సునందకి.

తన జీవితంలో ఇదో కొత్త వరవడిలా అనిపించింది. హైమావతి గుర్రుగా చూస్తున్న కళ్లే గుర్తుకు వచ్చాయి. అయిష్టంగానే వెజ్ బిర్యాని తిన్నది. ఆమె ఒక్కత్తీ వస్తే ఎదురెదురుగా కూర్చుని కాళ్లతో కాళ్లు తాకించి... ఏదో అనుభూతి పొందాలను కున్నాడు మనోజ్. మణికుమారి కూడా ఉండడంతో కొంచెం వెనక్కి తగ్గక తప్పలేదు.

అయినా, కాళ్లు తాకించాడు. మణికుమారి అతని చేష్టలు, సునంద ఇబ్బందినీ గమనిస్తూనే ఉంది. అతను ఐస్‌క్రీమ్‌కి ఆర్డర్ చేయబోయాడు. సునంద వద్దంది.

"థ్యాంక్సండి..." మణికుమారి చెప్పింది. మనోజ్ చేయందించాడు. మణికుమారి షేక్‌హ్యాండ్ ఇచ్చింది. సునందకూ చేయి అందించాడు మనోజ్. మర్యాదకోసం ఆమె కూడా షేక్‌హ్యాండిచ్చింది. కానీ, అతను చేయి పట్టుకోవడంలో మర్యాద కనిపించలేదామెకు. ఎలక్ట్రిక్ షాక్ కొట్టినట్లు ఫీలయ్యింది సునంద.

ఆఫీసుకు వచ్చిన దగ్గరనుంచి ఈ క్షణం దాకా జరిగిన సంఘటనలు ఒక్కసారిగా ఆమె వెన్ను చరచినట్లనిపించాయి. వళ్లంతా చెమట పట్టేసింది. తిన్న బిర్యానీ అంతా కడుపులో దేవేస్తున్నట్లనిపించింది. మధ్యాహ్నం ఎలా గడిపిందో ఆమెకే తెలీదు. ఇంటికి రాగానే చేయి రుద్దిరుద్ది కడిగింది. ఎంత కడిగినా ఏదో అసంతృప్తి. ఈ అనైతిక నటన తన వల్ల కాదు. తనకొద్దు.... వద్దుగాక వద్దు...

మరునాడు ఎప్పటిలాగానే తయారై, ఆఫీసుకు టైంకు వెళ్లాలని తొందరపెట్టే భార్య సునందను చూసి ఆశ్చర్యంగా ముఖం పెట్టాడు భర్త!

**హాస్యచినుకులు శీర్షికలో ప్రచురణకు ఆరోగ్యమైన హాస్యాన్ని పండించే జోకులకు ఆహ్వానం**


భారతదేశములో అతిపెద్ద జ్యోతిష్య గ్రంథాలయము గల ఏకైక సంస్థ



నా గురుదేవులు శ్రీ మురుగ భూషణమ్‌గారు (నవశక్తి నిలయమ్, చెన్నై)

సాయి త్రిశక్తి నిలయమ్



రాజర్షి - బ్రహ్మర్షి దైవజ్ఞ కె. అచ్చిరెడ్డి B.Sc., జ్యోతిష్య - రత్న - వాస్తు శాస్త్ర - పరిశోధకులు

(జ్యోతిష్య పరిశోధన - అభివృద్ధి కేంద్రం)

సరస్వతీ మహల్, MIG 132/1, H.B కాలనీ, ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ఎదురుగా, భవానీపురం, విజయవాడ-520 012 ఫోన్: 2417796

ESTD : 1977

జ్యోతిష్య వాస్తు - హస్త సాముద్రిక - రత్న శాస్త్రాలలో సుమారు 30 సం॥రాల అనుభవజ్ఞులు, దేవీఉపాసకులు, దైవజ్ఞ - రాజర్షి బ్రహ్మర్షి కె. అచ్చిరెడ్డి గారు పలువురు సినీ, రాజకీయ రంగ ప్రముఖుల భవిష్యత్ ఫలితాలను చెప్పి మన్ననలు పొందియున్నారు. జాతీయస్థాయిలో పలు అవార్డులు, సన్మానాలు - సత్కారాలు పొందియున్నారు.